## మెరిట్ విద్యార్థులకు పారితోషికం

### పుట్టినరోజు న అందించిన 'చిన్ని'

**విశాలాంధ్ర-ఆమదాలవలస:** ప్రభుత్వ పాఠశాలలో చదివి అధిక మార్కులు సాధించిన వారికి తన పుట్టినరోజు సందర్భంగా నగదు పారితోషకాన్ని అందిస్తున్నట్లు వైసీపీ నాయకులు మాజీ కౌన్సిలర్ అల్లం శెట్టి ఉమామహే శ్వర రావు (చిన్ని) అన్నారు. ఆమదాలవలస మున్సిపల్ గేటు హై స్కూల్ 2023- 24 సంవ త్సరములో పదో తరగతి పరీక్ష లలో 550 మా ర్కులు పైబడి సాధించినటువంటి విద్యార్థుల కు ఆముదాలవలస గేటు మాజీ కౌన్సిలర్ అయిన టువంటి అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు (చిన్ని ) పుట్టినరోజు శుభ సందర్భంగా గురువారం శివ లింకి ధిల్లేశ్వరి, గంటేటి పావని, కుప్పిలి రుతిక, బస్వా నీరజలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపా యలు (1000)చొప్పున పారితోషకాన్ని బహూకరించారు. విధంగా గత ఐదేళ్ల నుండి ఇస్తున్నారు. ఈ ఏడాది కూడా తన పుట్టినరోజున విద్యార్థులకు పారితోషంగా అందించి వారిలో విద్య పట్ల మరింత పట్టుదల కావాలని ప్రోత్సహించారు.

## గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి

### మందస కేంద్రంగా ఐటిడిఏ కార్యాలయం ఏర్పాటు చేయాలి

### సిపిఐ జిల్లా నాయకులు చాపర సుందర్ లాల్

**విశాలాంధ్ర-మందస:** మందస కేంద్రంగా గిరిజన అభివృద్ధి సంస్థ ప్రధాన కార్యాలయంను ప్రభుత్వం మంజూరు చేయాలని జిల్లా సిపిఐ నాయకులు చాపర సుందర్ లాల్, గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మందసలో జిల్లా గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి తహసిల్దారు ఎస్.హైమావతి కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందస మండలంతో పాటు పలాస నియోజకవర్గంలో అపరిష్కృతంగా ఉన్న గిరిజనుల సమస్య పరిష్కరించాలని కోరారు. గిరిజన ప్రాంతంలో భూములన రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బడా పారిశ్రామికవేత్తలు భూ కబ్జాలకు పాల్పడుతున్నారని వీరు సంపాదించిన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరారు. గిరిజనులు దశాబ్దాలుగా సాగు చేస్తున్న భూములకు హక్కులు కల్పించి పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని కోరారు. ఎక్సైజ్ పోలీసులు గిరిజనులపై బనాయిస్తున్న అక్రమ సారా కేసులను ఎత్తివేయాలని, షెడ్యూల్ లేని గిరిజన గ్రామాలను 5వ షేడ్యూల్డ్ ప్రాంతాలుగా గుర్తించాలని అలాగే ఎస్సీ ఎస్టీ బ్యాక్లగ్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. గిరిజనులు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని 1/70 చట్టాన్ని అమలు చేయాలని గిరిజన గ్రామాల్లో సాగునీటి వనరులను మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి సవర హరికృష్ణ, గిరిజన సంఘం నాయకులు సవర ఎంగిలాకు, సవర సోంబా రమ్మ,, సవర నీలకంఠం, సవర కిరణ్ కుమార్, దండాసి రవి, సవర రమేష్, సవర జునాస్ ,సవర కురామణి, సవర భువనేశ్వర్ దులాయ్,సవర నీలకంఠం ఎ ఐ ఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సి .హెచ్. రవి తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన డీఎంహెచ్ఓ బాలమురళీకృష్ణ

- ఉద్యోగికి రీ పోస్టింగ్‌కై రూ.20వేలు డిమాండ్
- రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు

**విశాలాంధ్ర-శ్రీకాకుళం:** జిల్లాలో అక్రమసంపాదన కు అలవాటు పడ్డ అవినీతి అధికారు లు గురువారం ఏసీబీ అధికారులకు చిక్కారు. ఒక ఉద్యోగికి రీపోస్టింగ్ ఇవ్వడానికి రూ.20 వేలు డిమాండ్ చేసి ఆ మొత్తాన్ని సీసీ ద్వారా తీసుకుంటుండగా డీఎంహెచ్ఓ బాలమురళీకృష్ణ ను ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల మేరకు కళ్లేపల్లి పీహెచ్‌సీలో సీనియర్ సహాయకురాలిగా పనిచేసిన దివ్యాంగురాలు ఎ.కాంతమ్మ 2024 అక్టోబర్ 2న మెడికల్ లీవ్‌పై వెళ్లి, ఆ తర్వాత సమాచారం ఇవ్వకుండా విధులకు గైర్హాజరై రీపోస్టింగ్ కోసం ఆర్‌జేడీని సంప్రదించింది. ఆర్‌జేడీ కార్యాలయం రీపోస్టింగ్ ఇవ్వాలని డీఎంహెచ్ఓ కు ఫిబ్రవరిలోనే ఆదేశాలు జారీ చేశారు. ఆదేశాలు అమలుచేయాలని డీఎం హెచ్ఓ కార్యాలయం చుట్టూ తిరిగినా స్పందించ లేదు. రీపోస్టింగ్ కోసం సీసీ వాన సురేష్ డీఎం హెచ్ఓ బాలమురళీ కృష్ణతో మాట్లాడి రూ.20వేలు డిమాండ్ చేశాడు. దీంతో ఆమె ఏసీబీ అధికారులను సంప్రదించింది. అందులో భాగంగా గురువారం రూ.20 వేలు నగదు ఇచ్చింది. ఆ సమయంలో ఏసీబీ అధికారులు ప్రవేశించి డీఎంహెచ్ఓ , సీసీల ను అదుపులోకి తీసుకున్నారు. రికార్డులు పరిశీలించిన అనంతరం విచారించి కేసు నమోదుచేసి విశాఖపట్నం ఏసీబీ కోర్టులో హాజరు పరుస్తామని ఏసీబీ డీఎస్పీ రమణ మూర్తి తెలిపారు.

## మున్సిపాలిటీలో తాగునీటి సమస్య పరిష్కరిస్తా

### రూ.20 లక్షలతో ట్యాంకుల ద్వారా నీరు సరఫరా

### పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

**విశాలాంధ్ర-పలాస:** పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో తాగునీటి సమస్య పరిష్కరిస్తానని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు.గురువారం కాశీబుగ్గ న్యూ కాలనీలో మున్సిపల్ సాధారణ నిధులు రూ. 20 లక్షలు వ్యయంతో సరఫరా చేయనున్న నీటి ట్యాంకులకు ఆమె పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో తాగునీటి సమస్యతో ప్రజలు అనేక అవస్థలు పడుతున్న వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మొదటి ప్రాధాన్యతగా తాగునీటి పైనే దృష్టి పెట్టామన్నారు. ఉద్దానం మంచి నీటి ప్రాజెక్టు నుంచి పలాస కాశీబుగ్గ పట్టణాలకు వేసవిలో తాగునీరు అందిస్తామని చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగిందని, మరోవైపు పనులు జరుగుతున్నాయన్నారు. తాగునీరు కోసం మహిళలు ఇబ్బందులు పడనవసరం లేదని, ఉద్దానం మంచి నీటి ప్రాజెక్టు నుంచి నీరు వచ్చే వరకు మున్సిపల్ వీధులకు రోజుకు 24 ట్యాంకుల ద్వారా నీటిని సరఫరా చేస్తామని చెప్పారు. పలాస ప్రాంతానికి 12 ట్యాంకులు, కాశీబుగ్గ ప్రాంతానికి 12 ట్యాంకుల చొప్పున నీటిని సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ట్యాంకుల ద్వారా నీటిని సరఫరా చేసే సమయంలో మహిళలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమన్వయం చేస్తూ సక్రమంగా నీటిని సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, లొడగల కామేశ్వరరావు యాదవ్, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, వార్డు ఇన్చార్జి కొత్త సత్యం, చెల్లూరు రామకృష్ణ, ఎం నరేంద్ర, దువ్వాడ శ్రీకాంత్, బి నాగరాజు, సప్ప నవీన్, మున్సిపల్ కమిషనర్ ఎన్ రామారావు, మున్సిపల్ డిఇ కనకరాజు, ఎఇ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందిస్తాం

### రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్

**విశాలాంధ్ర-ఆమదాలవలస:** ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న మొదటి రెండవ తరగతి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు తోపాటు నోట్ బుక్ లు కూడా అందించినట్లు టిడిపి నాయకులు, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ తెలిపారు. గురు వారం తొగరాం కళాశాలలో రెండు టైటిల్స్ ఇంట ర్మీడియట్ సెకండ్ ఇయర్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ ఓటమి ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి విద్యార్థులకు మెరుగైన నాణ్యమైన విద్యను అం దించడంలో భాగంగా ఇంటర్ విద్యార్థులకు కూడా స్టూడెంట్ కిట్ అందించ నున్నామని వివరించారు. పుస్తకాల్లో కూడా నాణ్యత ప్రమాణాలు పాటించి అందించడంలో విద్యాశాఖ మంత్రి లోకేష్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని తయారు చేయిస్తున్నారు అని అ న్నారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఇంటర్ విద్యా ర్థులకు తరగతులు ప్రారంభించి స్టూడెంట్ కిట్ అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఫస్ట్ ఇయర్ ఈ నెలాఖరులోగా జాయినింగ్లు పూర్తయితే వారికి కూడా కిట్టందించి తిరిగి కళాశాలలకు సెలవులు ప్రకటించడం ఉన్నామన్నారు. ఎండలు తీవ్రత మే నెలలో అధికంగా ఉండటంతో ఆ నెల వేసవి సెల వులు తిరిగి విద్యార్థులకు కల్పించేందుకు ప్రభు త్వం అన్ని ఏర్పాట్లు చేసిందని అన్నారు. సెకండి యర్ విద్యార్థులకు పాఠ్యాంశాలు అందించి ప్రభు త్వం విద్యకు ప్రాధాన్యతీస్తుందని కళాశాల ప్రిన్సి పల్ వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాప కులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొ న్నారు.

## మృతుల కుటుంబాలకు వైసీపీ ఆర్థిక సహాయం

### భాధిత కుటుంబ సభ్యులకు అండగా ఉంటాం

### మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

**విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు:** మండలం మంచినీళ్ల పేట వద్ద ఇటీవల ప్రమాదవశాత్తు జరిగిన పడవ ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరు మత్స్యకారుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.50 వేలు చొప్పున వైసీపీ తరపున మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు తన పార్టీ కేడర్ తో భాధిత కుటుంబ సభ్యులకు గురువారం ఆర్థిక సహాయం అందజేశారు. మాజీ మంత్రి డాక్టర్ సీదిరి నియోజకవర్గంలో అందుబాటులో లేక పోయినప్పటికి జరిగిన సంఘటన తెలుసుకొన్న అయన మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలను అప్రమత్తం చేసి, భాధిత మత్స్య కార కుటుంబాలకు ధైర్యం చెప్పి, వైసీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చి రావాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలతో అయన స్వయంగా ఫోన్ లో మాట్లాడి ధైర్యం చెప్పి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. మండలం, మంచినీళ్ల పేట గ్రామనికి చెందిన ఇద్దరు మత్స్యకారులు జీవన భృతి కోసం చేపల వేటకు వెళ్లి గల్లంతయిన ఆ ఇద్దరు మత్స్యకారుల మృతదేహాలు తీరానికి కొట్టుకురావడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.50 వేలు చొప్పున వైయస్సార్ కాంగ్రెసు పార్టీ తరపున ఆర్థిక సహాయాన్ని తాను నియోజకవర్గంలో అందుబాటులో లేని కారణంగా వజ్రపుకొత్తూరు మండల వైయస్సార్ కాంగ్రెసు పార్టీ క్యాడర్ చేతులు మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి ఉప్పరపల్లి ఉదయకుమార్,జడ్పీటీసీ పాలిన శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి దువ్వాడ మధుకేశ్వరరావు,పార్టీ అధ్యక్షులు తిర్రి రాజారావు, వైస్ ఎంపీపీ వంక రాజు,మత్స్యకార ఐక్యవేదిక నాయకులు కొమర దేవరాజు, మత్స్యకార నాయకులు అంబటి ఆనంద్,రామకృష్ణ ,దున్న హరికృష్ణ, దున్న బుజ్జి,మడియా రామకృష్ణ,గ్రామస్తులు సంబురావు,సింహాచలం, లక్ష్మయ్య , మోహన్ రావు, వీరాస్వామి,చిన్నారావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ సస్పెన్షన్ రద్దు చేయాలి

### టెక్కలి డిపో ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి

నిరసన తెలియజేస్తున్న దృశ్యం

**విశాలాంధ్ర -టెక్కలి:** అన్యాయంగా సస్పెండ్ చేసిన పలాస డిపో కండక్టర్ ఎన్ నీలకంఠం సస్పెన్షన్ రద్దు చేయాలని టెక్కలి డిపో ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి ఎన్ మోహన్ రావు డిమాండ్ చేశారు. జోనల్ కమిటీ పిలుపు మేరకు టెక్కలి ఆర్టీసీ గ్యారేజ్ ఎదురుగా ఆ సంఘం ఉద్యోగులు గురువారం ఎర్రబ్యాడ్జీలు ధరించి, భోజన విరామ సమయంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్ రావు మాట్లాడుతూ ఉద్యోగులకు 1/2019 ఉత్తర్వులను కచ్చితంగా అమలు పరచాలని, కొత్త బస్సులకు అనుగుణంగా అన్ని డిపోలలో స్పేర్ పార్ట్స్ లను సప్లై చేయాలని, శ్రీకాకుళం రెండవ డిపో మేనేజర్ అవలంబిస్తున్న మొండివైఖరి విడనాడాలని, ఇటీవల ట్రాఫిక్ సిబ్బందిపై జరుగుచున్న దాడుల నుండి భద్రత కల్పించాలని, ట్రాఫిక్ సిబ్బందికి నైట్ అవుట్ అలవెన్స్ లను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి మురళి, ఎస్ ఎస్ వి రమణ, కే కృష్ణ, ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## పీజీ, ఇంజనీరింగ్ సెమిస్టర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

**విశాలాంధ్ర-ఎచ్చెర్ల:** డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ, అనుబంధ కళాశాలల విద్యార్థుల వివిధ సెమిస్టర్ పరీక్షల షెడ్యూల్ను విడుదల చేసినట్టు వర్సిటీ ఎగ్జామినేషన్ డీన్ డాక్టర్ ఎస్.ఉదయభాస్కర్ గురువారం తెలిపారు. పీజీ కోర్సుకు సంబంధించి నాలుగో సెమి స్టర్ పరీక్షలు ఈ నెల 21వ తేదీ నుంచి, ఇంజనీరింగ్ 8వ సెమిస్టర్, ఎంసీఏ నాలుగో సెమిస్టర్ పరీక్షలు ఈ నెల 24 నుంచి, బీపీఈడీ, డీపీఈడీ నాలుగో సెమిస్టర్ పరీక్షలు ఈ నెల 23 నుంచి జరుగుతాయన్నారు. వర్సిటీ కేంద్రంగా జరిగే ఈ పరీక్షలకు ఈ నెల 14వ తేదీలోగా ఫీజు చెల్లించాలన్నారు.

## సీపీఐ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

### సీపీఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ

**విశాలాంధ్ర-సోంపేట:** సోంపేటలో మే నెల 8, 9 తేదీల్లో జరగనున్న సీపీఐ 25వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ పేర్కొన్నారు. సోంపేటలో ఆయన గురువారం పత్రికా సమావేశంలో మాట్లాడారు. జీడి మామిడి పంటకు 80 కిలోల బస్తాకు 16వేల రూపాయలు మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొంత కాలంగా జీడి రైతాంగం దశల వారీగా పోరాటాలు చేస్తున్నప్పటికి పాలక ప్రభుత్వాలు స్పందించడం లేదని అన్నారు. ప్రస్తుత సీజన్‌లో జీడికి మద్ధతు ధరను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలని కోరారు. గిరిజన గ్రామాలను షెడ్యూల్డ్ ఏరియాగా ప్రకటించి 1/70 చట్టం అమలు చేయాలని, గిరిజనులకు పోడు పట్టాలు అందజేయాలని కోరారు. సాగులో ఉన్న బంజరు భూములకు పట్టాలివ్వాలని జీఓ నెంబర్ 3 అమలు చేయాలని డిమాండ్ చేశారు. వంశధార రిజర్వాయర్ పనులు పూర్తి చేసి చివరి భూములకు సాగు నీరు అందించాలని వంశధార కాలువను ఆధునీకరించాలని కోరారు. కాలువకు నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ సహాయ కార్యదర్శి లండ వెంకటరావు, కార్యవర్గ సభ్యులు సాలిన నారాయణస్వామి పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితుడ్ని ఆదుకున్న ఎమ్మెల్యే ఎన్ఈఆర్

**విశాలాంధ్ర- రణస్థలం:** రణస్థలం మండలం నారువ గ్రామం లో జీరు అప్పన్న గత 10 సంవత్సర కాలం నుండి రెండు కిడ్నీలు చెడిపోయి డైయాలసిస్ చేసుకుంటూ మంచాన బారినపడి చాలా కాలం నుండి బాధపడుతున్నారు. ఆయనకు ఇద్దరు కుమార్తులు వున్నారు. నిరుపేద కుటుంబం అవటం వలన తన భార్య కూలి పనిచేసుకుంటూ పిల్లలను చదివించుకుంటూ భర్తను రోజు విడిసి రోజు హాస్పిటల్ కు తీసుకెళ్లడం వలన జీవినోపాధి కష్టం అవుతుందని గ్రామపెద్దలు అయినటువంటి బీజేపీ సీనియర్ నాయికులు జీరు గురునాధరెడ్డి కి చెప్పడం జరిగింది. అయనకు చెప్పిన వెంటనే స్పందించి ఎచ్చెర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే (ఎన్ఈఆర్) నడుకుదిటి ఈశ్వరరావు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఏమ్మెల్యే వెంటనే స్పందించి నిరుపేదకుటుంబాన్ని ఆదుకోవాలని వెంటనే గవర్నమెంట్ వారు దృష్టికి తీసుకెళ్లారు. గవర్నమెంటవారు వెంటనే స్పందించి డైయాలిసిస్ పేసింటుకు పెన్షన్స్ పదివేలు రూ.10వేలు ఇప్పించడం జరిగింది. అందుకుగాను ఆ గ్రామస్తులు ఏమ్మెల్యే ఎన్ ఈ ఆర్ ప్రత్యేక చొరవతీసుకొని పెన్షన్స్ ఇప్పించినందుకు నారువ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**విశాలాంధ్ర-ఎచ్చెర్ల:** మండలంలోని ఎచ్చెర్ల, కొయ్యాం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటలకు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఈఈ పైడి యోగేశ్వరరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ తీగలకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగింపు, నిర్వహణ పనుల కోసం సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఎచ్చెర్ల, కొయ్యాం, నిమ్మవానిపేట, కొత్తవానిపేట, అజ్జరం గ్రామాలకు సరఫరా నిలిపివేస్తున్నామన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే శిరీషకు వినతి

**విశాలాంధ్ర-కాశీబుగ్గ:** ఆటో ఫిట్నెస్ పరీక్షలు చేయించేందుకు నానా అవస్థలు పడుతున్నామని, ఈ సమస్యను పరిష్కరించాలని ఆటో కార్మికులు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషకు విజ్ఞప్తి చేశారు.గురువారం ఆటో యూనియన్ల గౌరవాధ్యక్షుడు, టీడీపీ నాయకుడు దువ్వాడ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఆటో కార్మికులంతా ఎమ్మెల్యే శిరీషను ఆమె కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దువ్వాడ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రస్తుతం ఆటో ఫిట్ నెస్ పరీక్షలు చేయించాలంటే ఎచ్చెర్ల వెళ్ళాల్సి వస్తోందని, ఈ నేపథ్యంలో రాను పోను రెండొందల కిలోమీటర్లు ఆటోతో ప్రయాణం చేయాల్సి వస్తుందన్నారు. అనివార్యకారణాలతో పరీక్ష వాయిదా పడితే ఇబ్బందులు అధికంగా ఉన్నట్టు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే శిరీష పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## రోడ్డు ప్రమాదంలో క్లీనర్ మృతి

**విశాలాంధ్ర -మందస:** మందస మండలం బిన్నల మదనాపురం గ్రామ సమీపం జాతీయ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ క్లీనర్ మృతి చెందాడు. విజయవాడ నుంచి ఒడిషా కు మిరపకాయల లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాద సమయంలో లారీ క్లీనర్ పై లారీ పడడం ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు.డ్రైవర్ క్షేమంగా బయట పడ్డాడు విషయం తెలుసుకున్న మందస పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మౌలిక సదుపాయాలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత

### ఎమ్మెల్యే గొండు శంకర్

**విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్:** శ్రీకాకుళం రూరల్ మండలం కిష్టప్ప పేట ప్రాంతంలో డ్రైనేజీలు, సిసి రోడ్లు, శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ పరిశీలించారు. అనంతరం గ్రామస్తులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ సీసీ డ్రైన్లు సిసి రోడ్ల నిర్మాణము లు పూర్తిస్థాయిలో జరిగే విధంగా, అభివృద్ధి కార్యక్రమాలు పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక గ్రామీణ ప్రాంతాలు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బొడ్డేపల్లి శైలజ స్థానిక నాయకులు , కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## పంచాయతీ కమిషనర్‌ను కలిసిన ఎన్ఈఆర్

**విశాలాంధ్ర-రణస్థలం:** పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ ను కలిసి నియోజకవర్గానికి నిధులు మంజూరు చేయాలని ఎచ్చెర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు కోరారు. బుధవారం కూటమి నాయకులను వెంట తీసుకుని ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పంచాయతీల నియోజకవర్గానికి సంబంధించి పలు అంశాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా కమిషనర్ కృష్ణతేజ తమ సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆయనతో పాటు నాయకులు ముప్పిడి సురేష్, పిసిని జగన్నాథం నాయుడు, కుమరాపు రవికుమార్, డీజీఎం ఆనందరావు, లంక ప్రభాకర్, పిన్నింటి బానోజీ నాయుడు, బెందు మల్లేశ్వర రావు, మధుబాబు, కనకారావు, జీరు రామారావు, లుకలాపు అప్పలనాయుడు తదితరులు ఉన్నారు.

## పక్షుల పట్ల ప్రేమ చూపుతున్న విద్యార్థులు

నీటి కుంటలు ఏర్పాటు చేసిన దృశ్యం

**విశాలాంధ్ర-కవిటి:** ప్రస్తుతం మండుతున్న వేసవి ఉష్ణోగ్రతల దృశ్య నీటి కొరత చాలా వరకు ఏర్పడింది. నీటి కోసం చాలా పక్షులు నీరు లేక జీవత్సవాలుగా మిగిలిపోతున్నాయి. దానిని గ్రహించిన కవిటి మండలం లొట్టిపుట్టుగ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పక్షుల పట్ల దయా, జాలి చూపుతూ తమవంతుగా నీటి కుండలను, ఆహార జాడీలను ఏర్పాటు చేసి తమవంతుగా పక్షుల పట్ల దాతృత్వాన్ని చూపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సీతం నాయుడు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ పరిసరాల్లో ఉన్న పక్షుల కోసం, జంతువుల కోసం నీటి కుండలను, ఆహార జాడీలను ఏర్పాటు చేయాలని సూచిస్తు తమ విద్యార్థులను అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలు చేరాలంటూ ప్రత్యేక డ్రైవ్

**విశాలాంధ్ర-సంతబొమ్మాళి:** ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలు చేరాలంటూ కోటబొమ్మాలి మండలం, కొత్తపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులు గురువారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జె. గోవిందరావు మాట్లాడుతూ, గతంలో ఈ పాఠశాలలో 500 మంది విద్యార్థులు చదివేవారిని, ప్రస్తుతం 200 మంది విద్యార్థులు మాత్రమే మిగిలిపో యారని అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తు న్నాయని, అధునాతనమైన సాంకేతిక పద్ధతుల్లో విద్యా బోధన నిష్ణాతులైన, ప్రావీణ్యత పొందిన ఉపాధ్యాయులతో జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షణ్ముఖ మాస్టారు, అప్పలనాయుడు, గౌరి, రాము, వెంకట్రావు, గోపి, విద్యార్థులు పాల్గొన్నారు.

## పలాసలో బంగారం దొంగలు అరెస్ట్..!

### 40 తులాలు బంగారం, 20 తులాల వెండి

### 26 వేలు నగదు, రెండు బైకులు, ఒక స్కార్పియో స్వాధీనం

### పోలీస్ సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్.పి. మహేశ్వర రెడ్డి

**విశాలాంధ్ర-పలాస:** జిల్లాలో ఇటీవల జరిగిన అనేక దొంగతనాలకు సంబంధించిన కేసులను పలాస పోలీసులు ఛేదించారు. శ్రీకాకుళంతో పాటు మన్యం జిల్లాలో 17 కు పైగా దొంగతనాలు చేసి పోలీస్ లకు దొరకకుండా తప్పించుకుని తిరుగుతున్న ఇద్దరు బంగారం దొంగలను కాశీబుగ్గ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. వీరి నుండి 400 గ్రాములకు పైగా బంగారం, 200 గ్రాములకు పైగా వెండితో పాటు డైమండ్ బ్రాస్లెట్, డైమండ్ లాకెట్ తో పాటు రెండు బైకులు, ఒక స్కార్పియో వాహనంను వారి నుండి స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్.పి. కే వి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. గురువారం కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో దొంగతనాలకు సంబంధించి వివరాలు ఎస్.పి. వెల్లడించారు. కాశీబుగ్గ సర్కిల్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి నర్సిపురం రైల్వే గేట్ ఫ్లైఓవర్ వద్ద వాహన తనిఖీలు చేపడుతుండగా ద్విచక్ర వాహనంపై వస్తున్న ఇద్దరు వ్యక్తులను అనుమానించి అదుపులోకి తీసుకుని విచారించారు. శ్రీకాకుళం, మన్యం జిల్లాల పరిధిలో 17 కేసుల్లో నిందితులుగా ఉన్న ఇద్దరు అంతర్ జిల్లాల దొంగలుగా గుర్తించారు. నిందితులు పార్వతీపురం మన్యం జిల్లా సీతానగరం మండలం జోగంపేటకు చెందిన పోల భాస్కరరావు, ఎచ్చెర్ల మండలం ముద్దాడపేటకు చెందిన ముద్దాడ నరసింగరావులని తెలిపారు. వారిని స్థానిక పోలీసులు విచారించగా శ్రీకాకుళం జిల్లాలో 16 దొంగతనాలు, మన్యం జిల్లా పాలకొండలో ఒక దొంగతనం చేసినట్టు తెలిపారన్నారు. వీటితో పాటు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో దొంగతనాలు చేసినట్లు గుర్తించామన్నారు. వారి వద్ద నుంచి సుమారు సుమారు రూ.40.20 లక్షల విలువ గల 435.52 గ్రాములు (37 తులాల) బంగారు ఆభరణాలు,. రూ.2 లక్షలు విలువ గల ఒక డైమండ్ బ్రాస్లెట్, లాకెట్, రూ.26 వేలు విలువ గల 233.2 గ్రాములు (20 తులాలు) వెండి వస్తువులు, రు.25 వేలూ నగదు, రెండు ద్విచక్ర వాహనాలు, ఒక స్కార్పియో వాహనంను సీజ్ చేసినట్టు తెలిపారు. స్వాధీనం చేసుకున్న మొత్తం సొత్తు విలువ 45.53 లక్షల రూపాయలని తెలిపారు. వీరు దొంగిలించిన ఆభరణాలను ఒడిశాకు చెందిన ముత్యాలు, విశాఖపట్నంకు చెందిన బోణి గోవిందరాజులు లకు, మన్యం జిల్లాకు చెందిన గ్రంధి శ్రీనివాసరావు, ఎచ్చెర్లకు చెందిన పోలం కృష్ణకు ఇచ్చినట్టు విచారణలో గుర్తించామన్నారు. దొంగిలించిన కొంత మొత్తంతో ఒక స్కార్పియో కొనుగోలు చేశారని తెలిపారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న రెండు ద్విచక్ర వాహనాలను నిందితుడు ముద్దాడ నరసింగరావు చోరీ చేసినట్టు తెలిపారు. నిందితులిద్దరూ ముందుగా ఒక గ్రామాన్ని ఎంచుకొని సాయంత్రం ఆ గ్రామానికి వెళ్లి ఫోన్ లను స్విచ్ ఆఫ్ చేసి తాళాలు వేసి ఉన్న ఇళ్లను రెక్కీ నిర్వహించి వారి వెంట తెచ్చుకున్న వస్తువులతో తలుపు తాళం విరగ్గొట్టి, బీరువాలు తెరిచి బంగారం, వెండి వస్తువులు అపహరించే వారని తెలిపారు. ఇద్దరు నిందితులు నేర ప్రవృత్తి కలిగినవారేనని తెలిపారు. వివిధ కేసుల్లో ఇద్దరూ వేర్వేరుగా జైల్ లో కొన్నాళ్ల పాటు ఉన్నారని వివరించారు. ఇద్దరూ అక్కడ పరిచయమై రాత్రివేళల్లో దొంగతనాలు చేయటం మొదలుపెట్టారని తెలిపారు. నిందితుడు పోలా భాస్కరరావుపై శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో సుమారు 37 చోరీ కేసులు నమోదయినట్టు తెలిపారు. 8 కేసుల్లో శిక్ష పడినట్టు వివరించారు. ముద్దాడ నరసింగరావుపై శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో సుమారు 17 చోరీ కేసులు, ఒక సారాయి కేసు నమోదయ్యాయని, మూడు కేసుల్లో శిక్ష పడిందన్నారు. కాశీబుగ్గ డీఎస్పీ వి. వెంకట వెంకటప్పారావు ఆధ్వర్యంలో చాకచక్యంగా వ్యవహరించి కేసు ఛేదించటంలో ప్రతిభకనబర్చడంపై ఎస్పీ అభినందించారు. కాశీబుగ్గ డివిజన్ పరిధిలో గంజాయి రవాణా నుండి దొంగతనాలు వంటి క్రైమ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి క్రైమ్ ను చేదిస్తుండడంతో పాటు నిందితులను పట్టుకోవడంలో మంచి చాకచక్యం ప్రదర్శిస్తుండడం పట్ల అయన డివిజన్ బృందంను అభినందించారు. ఈ కేసులో సీసీఎస్ ఎస్ఐ సూర్యచంద్రమౌళి, కాశీబుగ్గ సిఐ సూర్యనారాయణ, సీసీఎస్ ఎస్ఐ కె.మధుసూదనరావు, పోలీసు సిబ్బంది శ్యాంసుందరరావ్, కె.భాస్కరరావు, విజయ్ కుమార్, హరీష్, ఉషాకిరణ్ ను ఎస్పీ కొనియాడి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కేసులో కృషి చేసిన ఏఎస్పీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా

## రూ.34 లక్షలతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శిరీష శంకుస్థాపన

**విశాలాంధ్ర-పలాస:** పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీ తీర్చిదిద్దుతామని, అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నామని, ప్రతీ వార్డులో తాగునీరు, రోడ్లు, మౌళిక సదుపాయాలు కల్పించి పట్టణ రూపురేఖలే మార్చేస్తానని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధి శాంతి నగర్, తాళభద్ర, రాజాం కాలనీ, పెద్ద బ్రాహ్మణ వీధి, నీలాపురం, నర్సిపురం తదితర ప్రాంతాల్లో రూ. 34 లక్షల వ్యయంతో సిసి రోడ్లు, మురికి కాలువలు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.42 లక్షల నిధులను మంజూరు చేసి పారిశుధ్య పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీను నేరవేర్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఎంపీ నిధులతో కొన్ని వార్డుల్లో పవర్ బోర్లు నిర్మాణం చేపడుతున్నామన్నారు. ప్రతీ వార్డులో సిసి రోడ్లు, కాలువలు నిర్మాణం చేపడతామన్నారు. ఇప్పటికే కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు లొడగల కామేశ్వరరావు యాదవ్, గురిటి సూర్యనారాయణ గాలి కృష్ణారావు, వార్డు ఇంచార్జీలు చెల్లూరు రామకృష్ణ, కొత్త సత్యం, టి తిరుమల రావు, మాజీ కౌన్సిలర్ చంద్రశేఖర్ త్యాడి, మల్లా శ్రీనివాసరావు, ఎం నరేంద్ర, దువ్వాడ శ్రీకాంత్, బి నాగరాజు, సప్ప నవీన్, దడియాల నర్సింహులు, కొండే నర్సింహులు, సార నోములు, కుమ్మరి ఆత్మ రావు, కొరికాన శంకర్, జోగ మల్లి, మున్సిపల్ కమిషనర్ ఎన్ రామారావు మున్సిపల్ డిఇ కనకరాజు ఎఇ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పలాసలోనే వాహన ఫిట్ నెస్ సర్టిఫికెట్లు మంజూరు చేయాలి

## పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు దువ్వాడ శ్రీధర్(బాబా)

**విశాలాంధ్ర-పలాస:** పలాస కేంద్రంగా వాహన ఫిట్ నెస్ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు దువ్వాడ శ్రీధర్(బాబా) అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పలాస నియోజకవర్గంలో సుమారు 5000 ఆటోలతో వ్యక్తి గతం గా జీవనోపాది సాగిస్తున్న ఆటో డ్రైవర్ల కు ఆటో ఫిట్ నెస్ సర్టిఫికెట్ ప్రతీ సంవత్సరం యజమాని చేసుకోవాలనే ప్రభుత్వం నిబంధన ఉందని,ఇది వరకు పలాస లోనే మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆటో "ఫిట్" సర్టిఫికెట్స్ మంజూరు చేసేవారని అయితే ఇప్పుడు కొత్తగా శ్రీకాకుళం ఆర్టీవో కార్యాలయంలో ఫిట్ సర్టిఫికెట్ కోసం ఆటోలు తీసుకువెళ్లాలనే నిబంధన తేవడం వలన పలాస నియోజకవర్గంలో ఉన్న ఆటో డ్రైవర్లు నానా ఇబ్బందులకు గురి అవుతున్నారని ఇది చాలా బాధాకరమైన విషయమన్నారు. వేలాది ఆటోలు జాతీయ రహదారిపై శ్రీకాకుళం వరకు వెళ్లాలంటే ఆటో డ్రైవర్ కు అనేక ఇబ్బందులు కలుగుతాయని ఉన్నతాధికారులు స్పందించి ఎప్పటి మాదిరిగానే పలాస లో ఉన్న ఎంవీ ఐ కార్యాలయంలో ఆటో ఫిట్ సర్టిఫికెట్స్ ఇచ్చేలా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేసారు.

# సిఎం సహాయ నిధి తో ఎంతో మేలు : ఎమ్మెల్యే గొండు శంకర్

**విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్:** నిరుపేద కుటుంబాలకు, ఆసరాగా నిలిచేది ముఖ్యమంత్రి సహాయనిదని వీటి ద్వారా ఎన్నో కుటుంబాలు సహాయం పొందుతున్నాయని శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గార మండలం రామచంద్రపురం కి చెందిన గొలివి ప్రతాప్ కు వైద్యునిమిత్తం 10 లక్షలు ముఖ్యమంత్రి సహాయం నిధి నుండి వచ్చిన ఎల్ ఓ సి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పేద, మధ్యతరగతి కటుంబాలకు, ఆర్థికంగా సహాయ పడేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందని, గతంలో వైద్యం అందక ఎన్నో ప్రాణాలు పోయాయని, అటువంటి పరిస్థితి నేడు లేదని, తెలిపారు. ఈ సహాయం ద్వారా ఎన్నో జీవితాలు నిలబెడుతున్నాయని ప్రజల సంరక్షణ ధ్యేయంగా ముఖ్యమంత్రి సహాయనిధి పనిచేస్తుందని, తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఆటపాటలతో బోధన చేయాలి

**విశాలాంధ్ర-కవిటి:** ప్రాథమిక స్థాయి విద్యార్థులకు ఆహ్లాదకార వాతావరణంలో ఆట పాటలతో బోధన చేయాలని సీఆర్పీ బి. తులసీదాను అన్నారు. ఈ మేరకు గురువారం జగతి పంచాయతీలో గల చిన్నకర్రివానిపాలెం ప్రాథమిక పాఠశాలను సందర్శించి బోధన పద్ధతులను పరిశీలించారు. అనంతరం సోషల్ ఆడిటు చేయడం జరిగింది. ఇందులో స్కూల్ ఫర్నిచర్, టాయిలెట్లు, మధ్యాహ్న భోజనం రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం.జి.జానకిరావు తదితరులు పాల్గొన్నారు.

# దీక్షలకు ప్రొపెసర్ విష్ణుమూర్తి సంఘీభావం

**విశాలాంధ్ర-కవిటి:** కవిటిలో కులధ్రువీకరణ పత్రాలు కోసం బెంతొరియాలు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు గురువారం కి 463వ రోజుకు చేరుకున్న సందర్భంగా టెక్కలి ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొపెసర్ డి.విష్ణుమూర్తి దీక్షలు వారితో కూర్చొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బెంతొరియాల కుల ధ్రువీకరణ పత్రాలకు చర్యలు తీసుకోని వారి బిడ్డల భవిష్యత్తును కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెంతోరియా సంఘ కుల నాయకులు సుమన్ బిసాయి, బృందావన్ బిసాయి,కృష్ణ దోలాయ్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు కొఠారి చండీ యాత్ర

**విశాలాంధ్ర-కవిటి:** ఉద్దానం ఆరాధ్యదైవం కొఠారి చండీమాత అమ్మవారు యాత్ర శనివారం వింధ్యగిరిలో జరగనుంది. ప్రతి ఏటా శ్రీరామనవమి ముందు రోజు అశోకాష్టమి పర్వదినం యాత్ర నిర్వహించడం జరుగుతుంది. శుక్రవారం రాత్రి ఒడిషా రాజవంశీల దీపారాధనతో యాత్ర సంప్రదాయబద్ధంగా ప్రారంభిస్తారు. ఈ యాత్రకు జిల్లా నలుమూలల నుంచే కాక ఒడిషా ప్రాంతం నుండి అధిక సంఖ్యలో వేలాది మంది భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు.

# ఉచిత భోజనం అందజేసిన బిజెపి మండల అధ్యక్షులు

**విశాలాంధ్ర-టెక్కలి:** బిజెపి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ పుట్టినరోజు సందర్భంగా పేదలకు ఆకలి తీర్చాలని ఆలోచనతో బుధవారం టెక్కలి అభయం ఫుడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఉచిత భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు చేతుల మీదగా ఆహార పొట్లాలను అందజేసి వారి ఆకలి తీర్చారు. ఆకలితో ఉన్న ఆ ఆహారం పొట్లాలను అందుకున్న తరువాత వారి కళ్ళల్లో సంతోషాన్ని చూసి అధ్యక్షులు రాంజీ ఆనందపడ్డారు. పేదవాళ్ళకి ప్రతిరోజు ఆహారం అందించాలనే మంచి మనసుతో ఈ అభయం ఫుడ్ బ్యాంక్ ఏర్పాటు చేసిన సభ్యులకు సంతోషంతో కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు నీలిమ, లిఖిత్, బిజెపి నాయకులు ప్రధాన కార్యదర్శి నీతింటి రాజారావు, ఉపాధ్యక్షులు ఉమాబాబు పాల్గొన్నారు.

# డి.ఆర్.ఎన్‌లో ఎంసెట్ మెటీరియల్ పంపిణీ

**విశాలాంధ్ర-నరసన్నపేట:** స్థానిక ఇందిరానగర్ కాలనీలో ఉన్న డి.ఆర్.ఎన్ డిగ్రీ కళాశాలలో గురువారం విధ్యార్థులకు ఎంసెట్ కోచింగ్ మెటీరియల్‌ను జిల్లా వైసిపి అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విధ్యార్థులు ఎంసెట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి, తాము కోరుకున్న లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కె.సిహెచ్.బి.గుప్తా, రాజాపు అప్పన్న, కనపల శేఖర్‌రావు, సురంగి నర్సింగరావు, బొబ్బాది ఈశ్వరరావు, దుల్ల వెంకటరమణ, డిఆర్ఎన్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్వ్యూలకు 435 మంది హాజరు

**విశాలాంధ్ర-కవిటి:** బీసీల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ద్వారా అందిస్తున్న సబ్సిడీ రుణాలకు సంబంధించిన లబ్దిదారుల ఎంపిక కోసం స్థానిక మండల పరిషత్ కార్యాలయం గురువారం నిర్వహించిన ఇంటర్వ్యూలకు 633 మంది దరఖాస్తులు చేసుకోగా 435 మంది హాజరైనట్లు ఎంపీడీవో కె.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇందులో ఐదు బ్యాంకులు ఏపీజీవీ కవిటి 17, ఏపీజీవీ బోరింక 14, ఎస్బిఐ కవిటి 18, ఎస్బిఐ శిలగాం 17, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా రాజపురం 16 యూనిట్లు కేటాయించారు. అందుకు ఆయా బ్యాంకు అధికారులు లబ్దిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది. ప్రతీ పంచాయతీ నుండి భారీగా బీసీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తులు చేసుకున్నారు. దీంతో నాయకులు, లబ్దిదారులతో కార్యాలయం కిటకిటలాడింది.

# ముత్యాలమ్మ కోనేరు ఆక్రమణలను అరికట్టాలి

## వాకర్స్ క్లబ్ ప్రతినిధి డా.దువ్వాడ జీవితేశ్వరరావు

విశాలాంధ్ర-పలాస: పలాస కాశీబుగ్గ జంట పట్టణాల ప్రజలు సేదతీరేందుకు ఏర్పాటుచేసిన ముత్యాలమ్మ కోనేరు పార్క్ కు సంబంధించి జరుగుతున్న ఆక్రమణలను అరికట్టాలని వాకర్స్ క్లబ్ ప్రతినిధి డా. దువ్వాడ జీవితేశ్వరరావు అన్నారు. గురువారం ఆక్రమణలకు గురవుతున్న విధానాన్ని విలేకరులకు చూపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఇప్పటి ముత్యాలమ్మ కోనేరును డొక్కరి బుడ్డు అనే రైతు తర్లాకోట జమీందారు దగ్గర భూమిని కౌలుకు చేస్తుండేవారని ఆ భూమిని పలాస కు చెందిన సిందిరి ముత్యాలమ్మ కొనుగోలు చేసిందని గుర్తు చేశారు. అయితే అప్పట్లో పలాసలో మంగళవారం, కాశీబుగ్గలో శుక్రవారం జరిగే సంతకు అధికంగా ప్రజలు మరియు పశువులు వచ్చేవని వీరి దాహార్తిని తీర్చడానికి ముత్యాలమ్మ సుమారు మూడున్నర ఎకరాల పొలమును కోనేరును త్రవ్వించి తన దాతృత్వాన్ని చాటుకుందన్నారు. కాలక్రమేనా ముత్యాలమ్మ కోనేరు మురికి కూపంగా తయారైందని తెలిపారు. ఈ నేపథ్యంలో 2002 లో పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీగా ఆవిర్భావించాగా అప్పటి మున్సిపల్ చైర్మన్ వజ్జ బాబురావు జంట పట్టణాల ప్రజల సౌకర్యార్థం పార్కుగా తీర్చిదిద్ది 2005వ సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తో" నెహ్రూ పార్క్" గా నామకరణం చేసి ప్రారంభించబడిందన్నారు. పార్కుగా తీర్చి దిద్దబడినప్పుడే అప్పటి మునిసిపాలిటీ పాలకవర్గం సారథ్యంలో నెహ్రూ పార్క్ హద్దులు స్పష్టంగా నిర్ణయించబడ్డాయని, ఆ తర్వాత కాలంలో ఉత్తర పడమట దిశల్లో రిటర్నింగ్ వాల్సు నిర్మింపబడ్డాయన్నారు. తూర్పు దక్షిణ దిశల్లో పార్కు నిర్మాణం జరిగినప్పుడు వేసిన చిన్న చిన్న సిమెంటు దిమ్మలే కొన్ని ఇప్పటికే అక్కడే ఉన్నాయని, మునిసిపాలిటీ అధికారులు తూర్పు దక్షిణ దిశలో పార్క్ భూమి అన్యాక్రాంతం కాకుండా రిటర్నింగ్ వాల్సు ఏర్పాటు గాని లేకుంటే కనీసం సిమ్మెంటు స్తంభాలతో ముళ్ళ కంచెను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందన్నారు. పార్కులో గ్రీనరీ డెవలప్ చేయవలసిన అవసరం ఉందని, గతంలో పార్కుకు వాచ్ మెన్ ఉండేవాడని ప్రస్తుతం లేడని అన్నారు. పెద్ద పెద్ద నీడనిచ్చే చెట్లు, ఔషధ మూలికల చెట్లు నేడు కనుమరుగయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. మోకాళ్ల నొప్పులు ఉన్నవారు నడవడానికి సౌకర్యార్థం పచ్చికతో తయారుచేసిన నడిచే దారి ఒకటి, క్రోటన్ మొక్కల ఫెన్సింగ్ ఉండేదని

జిమ్ చేయడానికి సౌకర్యం ఉండేదని ఇవన్నీ పునరుద్ధరించాలన్నారు. సుమారు 50 అడుగుల నడిచే ట్రాక్ పాడైపోయిందని, రెండు దిక్కుల్లో ఉన్న రిటర్నింగ్ వాల్స్ తో పాటుగా మిగిలిన రెండు దిక్కుల్లో కనీసం ముళ్ల కంచే ఏర్పాటు చేస్తే పార్కులోకి పగటిపూట పశువులు, రాత్రి వేళల్లో సంఘ విద్రోక శక్తులకు ప్రవేశాన్ని నిరోధించవచ్చని అన్నారు. ఉత్తర దిక్కున ఉన్న హద్దుకు రెండు గేట్లు ఉన్నాయని, ఒక గేటు దగ్గర పార్కుకు స్థలం దానం చేసిన సిందిరి ముత్యాలమ్మ విగ్రహాన్ని, మరో గేటు వద్ద తొలి ప్రధాని దివంగత పండిట్ జవహర్ లాల్ నెహ్రూ విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు.

# మండల సమస్యలపై వాడీవేడి చర్చ

**విశాలాంధ్ర-సోంపేట:** సోంపేట మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు అధ్యక్షతన గురువారం జరిగింది. సమావేశం ఆద్యంతం వివిధ సమస్యలపై వాడివేడిగా చర్చ జరిగింది. ప్రధానంగా సోంపేటలో గల ఆక్రమణలపై సభ్యులు సమస్యలు లేవనెత్తారు. వీటిపై చర్చ సాగింది. ఆసక్తికరమైన చర్చ కొనసాగింది. పలాసపురం సర్పంచ్ తడక జోగారావు సోంపేట పంచాయతీ సమస్యలను లేవనెత్తారు. బిరుసువాడ కాలనీలో కళ్యాణ మండపం నిర్మాణానికి అనుమతులు లేనప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. నాలుగేళ్లుగా దీనిపై పోరాడుతున్నానని నిర్మాణం జరుగుతున్న భూమి కూడా అక్రమమేనని ఆరోపించారు. దీనిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అధికారులను ప్రశ్నించారు. పంచాయతీ ఈఓ శాంతకుమారి బదులిస్తూ బిరుసువాడలో కళ్యాణ మండపం నిర్మాణానికి గతంలో అధికారులు అనుమతులు మంజూరు చేశారని తర్వాత వచ్చిన అధికారులు ఆ అనుమతులకు రెన్యువల్ చేస్తూ కొనసాగించారని పేర్కొన్నారు. దీనిపై కోర్టులో వివాదం కూడా ఉందని, ఈ పరిస్థితుల్లో నిర్మాణదారులకు తాను ఎటువంటి నోటీసులు ఇవ్వలేనని స్పష్టం చేశారు. ఈ చర్చలో సోంపేట 1వ ఎంపీటీసీ పొడుగు కామేష్ మాట్లాడుతూ కళ్యాణ మండపం నిర్మిస్తున్న భూమి అక్రమం కాదని సక్రమమేనని జోగారావు ఆరోపణలను ఖండించారు. మాజీ ఎమ్మెల్యే లల్లా వద్ద కొనుగోలు చేసిన భూమి అని పేర్కొన్నారు. అనవసర రాద్ధాంతం చేసి సోంపేటలో అభివృద్ధిని అడ్డుకోవద్దని హితవు పలికారు. సోంపేట 5వ ఎంపీటీసీ సభ్యుడు ధర్మారావు మాట్లాడుతూ నూకాలమ్మ కొండ వెనుక గ్రామకంఠంలో అక్రమంగా కూటమి నేతలు పునాదులు వేశారని అలాగే దుర్గా గుడి సమీపంలో లేఅవుట్ ఖాళీ స్థలాన్ని టీడీపీ నేతలు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ఇండియన్ ఆయిల్ పెట్రోల్‌బంక్ వెనుక ప్రభుత్వ కాలువ స్థలంలో కొంత మంది ఆక్రమణలు చేశారని పునాదులు కూడా నిర్మించారని దీనిపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ధర్మారావు ప్రశ్నించారు. పొడుగు కామేష్ మాట్లాడుతూ సోంపేట జగనన్న కాలనీలో ఇళ్లస్థలాలు, ఇళ్లు క్రయవిక్రయాల కోసం దళారులు ప్రతిరోజు బేరసారాలు సాగిస్తున్నారని దీన్ని రెవెన్యూ అధికారులు అడ్డుకోవాలని కోరారు. కాలనీ స్థలంలో క్రయవిక్రయాలు చెల్లవని బోర్డులు పెట్టాలని కోరారు. పలాసపురం సర్పంచ్ జోగారావు ఆ పంచాయతీలో సిందుపురాణి అమ్మవారి ఆలయం భూములు 3 ఎకరాలు, మందస మండలం రట్టి గ్రామంలో వల్లభనారాయణస్వామి భూములు 9 ఎకరాలు ఆక్రమణలకు గురయ్యాయని ఆరోపించారు. ఆక్రమణదారులు భూములకు దర్జాగా డాక్యుమెంట్లు తయారు చేసుకుని ప్రభుత్వ బ్యాంకుల నుంచి రుణాలు కూడా పొందారని ఆరోపించారు. బిఆర్‌సిపురం సర్పంచ్ రోహిణి భర్త శ్రీకృష్ణ మాట్లాడుతూ సోంపేట మండలంలో పైడిగాం ఛానెల్, నారాయణపురం బేసి రామచంద్రపురం మధ్య ఆక్రమణలకు గురైందని దీని వల్ల పంట భూములకు నీరు అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఎంపీపీ డాక్టర్ దాసు మాట్లాడుతూ రట్టి, బారువ రహదారి కోసం ఉదారంగా స్థలమిచ్చిన బారువ రైతులకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేసిందని వాటికి సంబంధించి రెవెన్యూ అధికారులు ఇంత వరకు ఎందుకు పట్టాలివ్వలేదని ప్రశ్నించారు. గొల్లవూరు సర్పంచ్ పిన్నింటి ఈశ్వరరావు మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల ప్రారంభోత్సవంలో సంబంధిత అధికారులు ప్రోటోకాల్ పాటించకుండా ప్రజాప్రతినిధులను అవమానం చేయడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకృష్ణ మాట్లాడుతూ ఉపాధిహామీ అక్రమాల విషయంలో వైసీపీ సానుభూతిపరులైన ఫీల్డ్ అసిస్టెంట్లపై కూటమి నేతలు కక్ష గట్టి సస్పెండ్ చేయించారని ఇంత కన్నా దారుణమైన అక్రమాలు మండలంలో జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. సస్పెన్షన్లను ఎత్తి వేయాలని కోరుతూ మండల సమావేశం ఏకగ్రీవ తీర్మానం చేసింది. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, జెడ్పీటీసీ తడక యశోద, ఎంపీడీఓ ఈశ్వరమ్మ, వైస్ ఎంపీపీలు గుర్రాల శ్రీనివాస్, రేగు ప్రేమ, మాజీ ఎంపీపీ మంగి గణపతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అభయాంజనేయ విగ్రహ ప్రతిష్ట

**విశాలాంధ్ర-సోంపేట:** ఈ మండలం ఎర్రముక్కాం గ్రామంలో 21 అడుగుల ఎత్తయిన అభయాంజనేయ విగ్రహాన్ని గురువారం ప్రతిష్టించారు. ఈ సందర్భంగా ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గురు శుక్రవారాల్లో జరిగిన ఈ ప్రతిష్ట మహోత్సవంలో హోమాలు, కలశ హోమం, గణపతిపూజ, యంత్ర ప్రతిష్ట, ఊరేగింపులు, భజన కార్యక్రమాలు, విగ్రహ ప్రతిష్ట, అన్నసంతర్పణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎర్రముక్కాం గ్రామస్తులతో పాటు అండమాన్ నికోబార్ దీవుల మత్స్యకారులు, భిలాయి, విశాఖపట్నం, భద్రాచలం మత్స్యకార సంఘాలు ఆర్థికంగా సహకరించారు.

## క్రాల్ కు ఐతమ్ విద్యార్థుల ఎంపిక

**విశాలాంధ్ర-టెక్కలి:** ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో సిఎస్ఈ, ఐటి, ఈసిఈ, సిఎస్ఎం కోర్సులను 2025 విద్యాసం వత్సరంలో పూర్తిచేసిన ఎనిమిది మంది విద్యార్థులు హైదరాబాదు కేంద్రంగా ఉన్న క్రాల్ గ్లోబల్ సొల్యూషన్స్ ఎల్ఎల్పి (లిమిటెడ్ లయబిలీ పార్టనర్షిప్) కంపెనీలో ఉద్యోగాల కోసం ఎంపికైనట్టు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి. వి.నాగేశ్వరరావు గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. వార్షిక వేతనంగా ఒక్కొక్కరికి రూ.5 లక్షలు ఆ కంపెనీ చెల్లిస్తుందని డైరెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందిస్తూ అంకిత భావంతో విధులను నిర్వహించి ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడాలని ఆయన ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీని వాసరావు, హెచ్ డిలు, టిపిఒ డాక్టర్ ఎం.ఎస్.వి.ఎస్.ఎస్. కుమార్ తదితరులు విద్యార్థులను అభినందించిన వారిలో ఉన్నారు.

## విద్యతోపాటు వినయ విధేయతలు కలిగి ఉండాలి

### ఎంఈఓ ధనుంజయ మజ్జి



**విశాలాంధ్ర-కవిటి:** ప్రతి విద్యార్థి విద్యతోపాటు వినయ విధేయతలు కలిగి ఉండాలని మండల విద్యాశాఖాధికారి ధనుంజయ మజ్జి అన్నారు. ఈ మేరకు గురువారం బోరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం ననపల రామకృష్ణ అధ్యక్షతన ఫేర్వెల్ ఫంక్షన్ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖాధికారి ధనుంజయ మజ్జి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యవిజ్ఞానానికి మూలం ఉపాధ్యాయు లని అన్నారు. ఉపాధ్యాయులు విద్యతోపాటు జీవిత పాఠాలు కూడా బోధిస్తారని విద్యార్థి తప్పులు చేసినప్పుడు ఓ తండ్రిలా దండిస్తారని విద్యార్థుల మంచి భవిష్యత్తు కోసం ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడం కోసం ఉపాధ్యాయుల విద్యార్థుల పట్ల కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని అన్నారు. విద్యార్థులు విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని అటువైపుగా పయనించే దిశగా ఎల్లవేళలా కృషి చేయాలని అన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామస్తులు, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెత్తను సంపద కేంద్రానికి తరలించాలి

మాట్లడుతున్న ఈవోపీఆర్డీ

**విశాలాంధ్ర-కవిటి:** చెత్తను ఏక్కడి పడితే అక్కడ వేయకుండా తడి,పొడి చెత్తను వేరు చేసి సంపద కేంద్రానికి తరలించి స్వచ్ఛాంధ్రకు సహకరించాలని ఈవోపీఆర్డీ శివాజీ పాణిగ్రహి అన్నారు. ఈ మేరకు గురువారం కవిటి గ్రామ పంచాయతీలో ఇంటింటికి వెళ్లి చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించి ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూడి. లక్ష్మణరావు,ఈవో జి.వీరభద్ర స్వామి, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం సాయుధ పోరాట నేత పైల 15వ వర్ధంతిని జయప్రదం చేయండి

## సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రసాద్ పిలుపు

**విశాలాంధ్ర-పలాస:** శ్రీకాకుళం వీరోచిత సాయుధ పోరాట నేత, భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్ లెనినిస్ట్) న్యూ డెమోక్రసీ ప్రముఖ నాయకులు పైల వాసుదేవరావు 15వ వర్ధంతి సభ ఈ నెల 13న పలాసలో జరుగుతుందని ఈ సభను జయప్రదం చేయాలని న్యూ డెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఈ ప్రసాద్ పిలుపునిచ్చారు. గురువారం బొడ్డపాడు అమరవీరుల స్మారక మందిరంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా కమిటీ ఏర్పాటు చేసిన గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి పి ప్రసాద్ మాట్లాడుతూ భారత విప్లవోద్యమంలో అగ్ర నాయకుల్లో కామ్రేడ్ పైల ఒకరని, ఉపాధ్యాయ వృత్తిని వదిలి ఉద్యమాల బాట పట్టి 42ఏళ్ల అజ్ఞాత జీవితం గడిపిన విప్లవకారుడు కామ్రేడ్ పైల అని అన్నారు. 13న జరుగే పైల 15వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వారం పాటు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి తాంద్ర ప్రకాష్, జిల్లా సహాయ కార్యదర్శి మాధవరావు, పార్టీ మరియు ప్రజా సంఘాల నాయకులు గొరకల బాలకృష్ణ, జుత్తు వీరాస్వామి, పోతనపల్లి కుసుమ, వంకల పాపయ్య, కుత్తుము హేమ, మురిపిండి తాతారావు,సారా జగన్, సొర్ర రామారావు, బర్ల గోపి, గర్తం కామేశ్వరావు, మద్దిల వినోద్, మామిడి భీమయ్య, బదకల ఈశ్వరి, జానకి, జద్దే అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాయితీ రుణాలకు యువత ఆరాటం

దరఖాస్తులు పరిశీలిస్తున్న దృశ్యం

**విశాలాంధ్ర-ఆమదాలవలస:** ప్రభుత్వం వివిధ వర్గాల వారికి అందించే రాయితీ ద్వారా రుణాలు పొంది ఉపాధి కల్పించుకునే దిశలో యువత ఆరాటపడుతున్నారు. రాష్ట్ర ప్రభు త్వం 2024-25 సంవత్సరానికి గాను దారిద్ర రేఖ కు దిగువన ఉన్న వెనుకబడిన వర్గాల వారికి, అగ్ర కులాల్లోని పేదరికంలో ఉన్న వారికి రాయితీ రుణా లు అందించి వారి జీవన ప్రమాణాలు మెరుగు పరిచేందుకు ప్రభుత్వం రుణమెళాను ప్రకటించిం ది. ఇటీవల ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ రుణాలకు ఓబి ఎంఎంఎస్ ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాల ని అర్హత కలిగిన అభ్యర్థులకు 50% రాయితీతో రుణాలు మంజూరు చేస్తామని ప్రకటించింది. ప్రతి మండలానికి మున్సిపాలిటీకి రాయితీ రుణాల సంఖ్యను కూడా ప్రభుత్వం ప్రకటించింది. అందు లో భాగంగా ఆమదాలవలస పురపాలక సంఘా నికి 69 యూనిట్లు మంజూరు చేశారు. అందుకు గాను కోటి 56 లక్షలు రూపాయలను వీక్షించారు. దరఖాస్తుల బరువు ముగిసి వాటి పరిశీలన పుర పాలక సంఘ పరిధిలో 11 సచివాలయాలకు సంబంధించి 11 కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖా స్తులు పరిశీలన చేశారు. ఇందుకుగాను 486 మంది యువకులు దరఖాస్తు చేసుకున్నారు. బీసీ కులాల స్వయం ఉపాధి పథకానికి 57 యూనిట్లు 110 లక్షలు మంజూరు చేశారు. బీసీ కులస్తుల జనరిక్ మెడికల్ స్టోర్ ఒక యూనిట్ కు ఎనిమిది లక్షలు మంజూరు చేశారు. మేదర మరియు కుమ్మ రి కులస్తులకు ఐదు యూనిట్లకు గాను 15 లక్షలు మంజూరు చేశా రు. బ్రాహ్మణ కులస్తుల స్వయం ఉపాధి పథకానికి ఒక యూనిట్ మంజూరు చేసి అందుకుగాను ఒకటి పాయింట్ ఏడు మూడు లక్షలు రూపాయలు అందించారు. ఆన్లైన్లో దర ఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్లు స్క్రూటినీ మరియు ఇంటర్వ్యూలు గురువారం నిర్వహిం చారు. కమిషనర్ బాలాజీ ప్రసాద్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది ఇంట ర్వ్యూ లను నిర్వహించారు. బ్యాంకర్లు మాత్రం ఆ అభ్యర్థులు గతంలో పొందిన రుణాలు, వారి అప్పు తీర్చే విధానాలు అడిగి తెలుసుకున్నారు. యువత మాత్రం నిజమైన అర్హులకు ప్రభుత్వం అందించే రాయితీ రుణం కల్పిస్తారా, లేక పైర వీలుకే ప్రాధాన్యత ఇస్తారా అనే అంశంపై బహి రంగంగా చర్చించుకుంటున్నారు. కార్యక్రమంలో కమిషనర్ తోపాటు బ్యాంకుల మేనేజర్లు యూని యన్ బ్యాంక్, ఎస్బిఐ, ఏపీజీ వీబీ, కెనరా, బి ఓ ఐ, హెచ్డిఎఫ్సి, డిసిసిబి బ్యాంకు మేనేజర్లు మరి యు పురపాలక సంఘ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఒంటి పూట బడులు శతశాతం అమలు జరపాల్సిందే

## ఏపీ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం

**విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్:** రాష్ట్రంలో అత్యధికంగా వేసవి ఉష్ణోగ్రతలు నమోదౌతున్న దృష్ట్యా అన్ని పాఠశాలల యాజమాన్యాలు శత శాతం ఒంటిపూట బడులు పక్కాగా అమలు జరిగేలా ప్రత్యేక దృష్టి నిలపాలని ఇప్పటికే తమ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలో, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, విద్యాశాఖాధికారులతో పాటు శ్రీకాకుళం జిల్లా ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు తమ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలో జారీచేసినట్టు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఏపీ ఎస్సీపిసిఆర్) సభ్యులు గొండు సీతారాం చెప్పారు. గురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఇదే అంశంపై ఇటీవల ఆర్ సి నెంబర్ 30027/2/2023-ఏఐ పేరుతో రాష్ట్ర విద్యాశాఖ కూడా ఉత్తర్వులు జారీచేసిందని గుర్తు చేశారు,ఇప్పటికీ రాష్ట్రంలో వివిధ పాఠశాలల్లో ఈ ఉత్తర్వులు పాటించకుండా తొమ్మిది, పదో తరగతులకు ప్రత్యేక తరగతులు పేరిట రెండుపూటలు,అలాగే సాయంత్రం నాలుగు గంటలనుండి ఎనిమిదిగంటల వరకు పరోక్షంగా తరగతులు నిర్వహిస్తున్నట్లు తమ కమిషన్ కు విద్యార్థులు,వారి తల్లిదండ్రులు వివిధ ఫిర్యాదులు అంద జేస్తున్నారని చెప్పారు,ఈ తరగతులు నిర్వహణపై రాష్ట్రంలో ఎవరికీ ఎటువంటి మినహాయింపులు ఉండబోవని, ఒంటి పూట బడులు అమలు జరపాల్సిందేనన్నారు,తమ కమిషన్ ఆదేశాలు, ప్రభుత్వ ఉత్తర్వులు పాటించని పాఠశాలల యాజమాన్యాలపై, డేగకళ్ళతో పర్యవేక్షణ జరపడంతో పాటు ఆయా స్కూళ్ల గుర్తింపు రద్దుతో పాటు క్రిమినల్ చర్యలకు వివిధ సిఫారసులు చేయనున్నట్టు తెలిపారు. విద్యార్థులు,వారి తల్లిదండ్రులు (ఏపీఎస్‌సీపీసీఆర్2018ఎట్‌జీమెయిల్.కాం) నేరుగా ఫిర్యాదులు అందించాలని సీతారాం తెలిపారు.